ANDHRA JYOTI VIJAYAWADA Regd No. H. 14.

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

★★★ Telephones (4212) (4141)

పంపుటి 14
పంచిక 106

విజయవాడ, అక్టోబర్ 17, 1973 బుధవారం

4 పేజీలు
16 పైసలు

లేడీ డాక్టరు కావలెను

శ్రీనివాసా నర్సింగ్ హోమ్—వినుకొండ

శ్రీనివాసా నర్సింగ్ హోమ్, వినుకొండలో పని చేయుటకు M.B.B.S. స్థానమున లేడీ డాక్టరు కావలెను— అప్లికేషనులు 1-11-73 తేదీలోగా చేరునట్లు పంపవలెను.

ఇంటర్వ్యూ తేదీ తెలుపబడును

డాక్టరు R. సాంబయ్య M.B.B.S

T.A.C.T. ముఖ్యప్రకటన PALAKOL

ప్రమాణం మాకు ధరలు. ప్రొడక్షన్ ఖర్చులు అధికముగా పెరిగినందున సా. 15-10-73 వ తేదీ వరకు ఆర్డర్లను సొమ్ముతోపాటు మాకు చేరిన ఆర్డర్లు మాత్రమే ప్రమాణ ధరల ప్రకారం సరఫరా చేయడమైనది.
సా. 16-10-73 వ తేదీ లగాయితు మాకు చేరు ఆర్డర్లు అన్నియు పెండింగులోవుంచి, క్రొత్త ధరలు నిర్ణయించిన తదుపరి క్రొత్త ధరల ప్రకారం మాత్రమే సరఫరా చేయబడునని ఇందుమూలముగా మా కాలాదాడు లందరికి తెలియజేయుచున్నది ఇట్లు

ది అసోసియేటెడ్ కాటన్ టేప్ ఇండస్ట్రీస్ మార్కెటింగ్ కంపెనీ (Regd.) పాలకొల్లు (A.P)

భారీయెత్తున ఆయుధాలతో ఇజ్రాయెల్‌కు అమెరికన్ విమానాల రాక

'జాతిని బలహీనపరచడానికి కొన్ని శక్తుల ప్రయత్నాలు'

ఒరిస్సాలో వాకాదళం శిక్షణ సంస్థకు శంకుస్థాపనచేస్తూ ప్రధాని ఇందిర హెచ్చరిక

చిల్కా(పరిస్సు) అక్టోబరు 16— జాతిని బలహీనపరచడానికి యత్నిస్తున్న కొన్ని శక్తులనుండి దూరంగా వుండవలసిందిగా ప్రజలకు శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తి చేశారు. దేశ సమైక్యతను ఏకధాటిగా నైనా కాపాడాలని ఆమె కోరారు.

దేశ అభివృద్ధికి దారిద్ర్య నిర్మూలనకు ఇవి అవసరమని ఆమె అన్నారు.

రూ 67 కోట్లరూపాయల వ్యయంతో చిల్కా సమీపాన తీరాన నిర్మిస్తున్న నావికాదళ శిక్షణా సంస్థ భవనాలకు శంకుస్థాపన చేస్తూ ఆమె పై విధంగా అన్నారు.

బంగ్లాదేశ్ విమోచన సమయంలో భారత నౌకాదళం దారి కాలక్షేపమైన వాణి నిర్వహించినదని ఆమె ప్రశంసించారు.

శ్రీమతి ఇందిరా గాంధి చిల్కా సరస్సులో హెలికాప్టర్‌లో రాగానే ఆమెకు చిల్కా సరిస్సు ప్రాంతానికి వెళ్ళారు.

అక్కడ పైలాలు ప్రజలు పసుపుగా స్వాగతం చెప్పారు.

శ్రీమతి గాంధితోపాటు ఒరిస్సా గవర్నర్ శ్రీ బి. డి. జెటి కూడా వచ్చారు.

హెలిపాడ్ వద్ద ఆమెకు స్వాగతం చెప్పిన వారికి కేంద్ర రక్షణ సహమంత్రి శ్రీ జె. వి. పట్నాయక్, నావికాదళం ప్రధానాధికారి అడ్మిరల్ ఎస్. ఎన్ కొహ్లీ పాల్గొనివున్నారు

ఈ శిక్షణ సంస్థను 1500 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు.

ఒరిస్సా పర్యటన ప్రారంభం

భువనేశ్వర్, అక్టోబరు 16— ఒరిస్సాలో రెండు రోజులపాటు పర్యటించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు కటక్ ఏమీసంలోని దార్ బాటియా వచ్చారు.

ఆమె అక్కడినుంచి హెలికాప్టర్‌లో చిల్కా సరస్సు ప్రాంతానికి వెళ్ళారు.

టెల్ అవీవ్ కేంద్రాలపై ఇరాక్-సిరియా దళాల దాడులు

సినాయ్ యుద్ధరంగంలో ముమ్మరంగా టాంకు, శతఘ్ని దాడులు

టెల్ అవీవ్, అక్టోబరు 16— అమెరికా నేడు విమానాలలో ఇజ్రాయెల్‌కు ఆయుధాలు దించడం ప్రారంభించింది. అమెరికన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన పెక్కు విమానాలు నేడు ఆయుధాల పెట్టెలతో ఇజ్రాయెల్‌కు వచ్చాయి.

ఒక్కొక్క సందర్భంలో ఈ దిగే విమానాలకు మధ్య కొంచెం విరామాల వ్యత్యాసమే వుంది. పెట్టెలకు పెట్టెల ఆయుధాలను విమానాలనుంచి దింది. వరుసగా లారీలు తీరి వున్న ట్రక్కులకు ఎక్కిస్తున్నారు. ఇవి త్వరత్వరగా ఎవరికీ తెలియని చోటుకు తరలిస్తున్నారు.

ఈ ఆయుధాలు దిగుమతి అయిన విమానాలకు పేరు పెట్టడానికి వీలులేని అధికారులు ఎత్తికలారిపై అండలు పరిచారు.

విమానాశ్రయానికి కొంచెం దూరంగా విలేకరులను వుంచారు. ఆయుధాలను పెట్టెలపై ఏమి వ్రాసి వుందో దూరదర్శనం విలేకరులకు వార్యమైలేదు అయితే, ఈ పెట్టెలలో వున్నవి అమెరికన్ ఆయుధ సరఫరాలు అని మాత్రం కార్యదర్శి గల ఒక అధికారి చెప్పారు.

అమెరికన్ రవాణా విమానాలు రాత్రి టెల్ అవీవ్ సమీపంలో రోడ్ చేరుకుంటూ తిరిగాయి. వాటి ఆకారాన్నిబట్టి చూస్తే అవి సి-141 స్టార్‌లిఫ్ట్. విమానాలుగా గుర్తించవచ్చు.

అమెరికన్ విదేశాంగ శాఖ ప్రకటన అనంతరం ఇక్కడి ప్రజలు, అంటే ఇజ్రాయెలీ యుద్ధావసరాలు తీర్చేందుకు వస్తున్న విమానాలేనని భావించారు.

ఎత్తిమానియా యుద్ధం విస్ఫోటనం అవకాశాలు కనుచూపుమేరలో కానరానందున యుద్ధం ఎదుర్కొంటున్న రోజుల్లో ప్రవేశించిన సందర్భంగా ఈ విమానాలు వచ్చాయి.

ఇజ్రాయెలీ దండుపై ఇరాకీ-సిరియన్ సేనలదాడులు

ఈ రోజు మంగళవారం ఉదయం ఇరాకీ, సిరియన్ సేనలు సిరియాలోకి చొచ్చి ఇజ్రాయెలీ దళాలపై పెద్దఎత్తున దాడి ప్రారంభించాయి.

ఇవి ఇలా వుండగా టాంకు, శతఘ్ని దళాల మధ్య భీకరమైన ఫిరంగి కాల్పులు జరిగినట్లు ఇజ్రాయెలీ వైపు విలేకరులకు వివరించారు.

ఇజ్రాయెలీ దళాలు ఎక్కడినుంచి దాడి ప్రారంభించాయో తిరిగి ఆ ప్రదేశంవరకు ఆ దళాలను సిరియన్ సేనలు తరిమికొట్టాయని ఆ ప్రకటనలో వుంది.

ఈజిప్షియన్ తీర స్థావరాలపై కాల్పులు

ఈజిప్షియన్ పట్టణమైన సెంద్ర అలెగాండ్రియాకు తూర్పువున్న పైపిక కేంద్రాలపై తమ నావికా మిసైల్స్ బోటు కాల్పులు జరిపాయని ఇజ్రాయెలీ ప్రకటించింది. ముఖ్యంగా రాడార్ కేంద్రాలపై కూడా కాల్పులు జరిపారు.

ఇజ్రాయెలీ శ్రేణుల పేరుక భాగాన కమాండోలు దాడులు జరిపి, ఇజ్రాయెలీ వాయుసేనా విమానాన్ని ధ్వంసం చేసినట్లు ఈజిప్షియన్ వర్గాలు తెలిపాయి.

ఆగ్రామి ఈజిప్షియన్ విమానాశ్రయాల పై దాడులు జరుపుతున్న ఇజ్రాయెలీ విమానాలను తమ సైనికులు తిప్పికొట్టినట్లు అందులో వుంది

ఆ యుధాలతో రష్యన్ నౌకల తరలింపు

గురువు తెలియని 'ధారీ పరిస్థితులలో' సోవియట్ నౌకలు అక్టోబర్ 11 నుంచి సిరియన్ రేవు లటాకియాలో దిగుతున్నట్లు తెలిసినదని ఇజ్రాయెలీ వర్గాలు చెప్పాయి.

ఈజిప్టు మౌనం

ఇజ్రాయెలీకు పెద్దఎత్తున ఆయుధాల సప్లయి చేస్తూ అమెరికన్ ఎడారంగ కాలు చేసిన ప్రకటనపై ఈజిప్షియన్ అధికారులు వెంటనే వ్యాఖ్యానించలేదు

అయితే "అరేబియా" ఎత్తిక మాత్రం ఎత్తిమానియాలో అమెరికన్ జోక్యం అవ

(మిగతా 2 వ పేజీలో)

అమెరికన్ మెరైన్స్

వాషింగ్టన్, అక్టోబరు 16— మధ్యధరా ప్రాంతంలోని తమ ఆరవ నౌకాదళానికి మద్దతుగా అమెరికా నేడు సుమారు 2,000 మంది మెరైన్స్‌ను తరలించడం ప్రారంభించింది.

ఈ విషయాన్ని అమెరికన్ రక్షణశాఖ ప్రతినిధి ఇక్కడి ప్రకటించాడు. వార్తా కథనాలనుబట్టి మూడు హెడ్ క్వార్టరు మంచి 'జేనూ' నౌకలో ఈ మెరైన్స్‌ను తరలిస్తున్నారు.

లోకం తీరు

"ముఖ్యమంత్రి పదవికి చాలామంది నేనంటే నేనని పోటీ పడుతున్నారు కనుక, ఎవరికీ కోపంరాకుండా లాటరీ వేయడం మంచిదేమో!"

"సీనియారిటీ కంటె శక్తి, సామర్థ్యాలు ముఖ్యం"

ప్రధాన న్యాయమూర్తుల నియామకంపద్ధతి వివాదంపై జస్టిస్ చిన్నపరెడ్డి వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16— సీనియర్ జడ్జి ప్రధాన న్యాయమూర్తిగా నియమించబడాలన్న ఆరోపణ "హ్యర్థివర శక్తులవాదన అని. పూర్వపు మాజీ సంస్థానాధీశుల కాలంనాటి ఆదాయాలను తిరిగి ప్రవేశపెట్టడమేనని" ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఒ. చిన్నపరెడ్డి చిన్న ఇక్కడి అన్నారు.

కీర్తిశేషులు శ్రీ మోహన్ కుమార మంగళం రచించిన "న్యాయ వ్యవస్థలో నియామకాలు పుస్తకంపై శ్రీ రెడ్డి సమీక్షోపన్యాసం చేశారు ఈ కార్యక్రమాన్ని పేట్ బుక్ క్లబ్ నిర్వహించింది.

ప్రసారిత ఎత్తిక సంపాదకుడు శ్రీ సి. సత్యనారాయణ కొలాని వ్రాసిన పుస్తకం చెప్పారు.

"ప్రభుత్వంలో గాని, మరెక్కడైనాగాని ఉన్నత ఉద్యోగాల నియామకం సంబంధంగా నైపుణ్యం, శక్తి, ధైర్యాలు చూస్తారేగాని సీనియారిటీ మాత్రమే చూడకూడదు" అని కూడా శ్రీ రెడ్డి ఉద్ఘాటించారు.

"న్యాయ వ్యవస్థలో ఉన్నత ఉద్యోగాల నియామకం మాత్రం తేడా ఎందుకు ఇంజనీరింగ్ విద్యార్థులు తీసుకోవడానికి సంబంధించి సుప్రీం కోర్టులో ఒక అంశం జడ్జీల నియామకానికి సంబంధించి వస్తుంది. అప్పుడు ఒక్కటిమాత్రమే ప్రధాన న్యాయమూర్తి పదవికి అర్హత అవుతుంది. న్యాయకర్తవ్యంపట్ల ఇతర లక్షణాలు కూడా కావాలి. ఒక సీనియర్ జడ్జి ప్రధాన న్యాయమూర్తి పదవికి పోటీపడుతూ కావలసిన అవసరం తప్పనిసరికాదు. ఉదాహరణకు, ఇంటర్ గొప్పగా ఆధిపత్యం చెలాయించవచ్చు కానీ, హోం జడ్జికి మంచి కెపెక్ కాలేదుగదా" అని శ్రీ చిన్నపరెడ్డి అన్నారు.

ఇటీవల రాష్ట్రాంగం సవరణం కేసులో "రాజ్యాంగ ప్రాథమిక వ్యవస్థ అనే కొత్త సిద్ధాంతాన్ని కొనసాగించడం ఎవరికీ సీనియారిటీ అని రాజ్యాంగంలో ఎక్కడా లేదని అన్నారు.

ఈ న్యాయమూర్తులు సుప్రీంకోర్టుకు తగిన మార్గదర్శకత్వం ఇవ్వడానికి ఉద్దేశించి తమ సిద్ధాంతాన్ని అన్వయించుకుంటున్నారని, ఇలా జడ్జీలు "రాజ్యాంగం ప్రాథమిక స్వభావం అర్థం కోసం వెంటనే ఎత్తివేయవలసి వస్తుందని శ్రీ రెడ్డి ఉద్ఘాటించారు.

పాలక పార్టీ రాజ్యాంగాన్ని విస్తృతం చేయడం ప్రయత్నిస్తున్నదని ఆయన కొనసాగించారు. దురుద్దేశపూర్వకమైన అలోచన అని, ఒక వేళ ప్రభుత్వ పక్షం ఆ విధంగా చేయడం ప్రయత్నిస్తే అది అరికట్టవలసింది ప్రజలే గాని, జడ్జీలు కాదని శ్రీ చిన్నపరెడ్డి అన్నారు.

రాష్ట్రంలో ఇతోధికంగా వ్యవసాయం అభివృద్ధి

ఎం. పి. శ్రీ రణధీర్ సింగ్ ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16— రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఆ దోళనలు ఉత్పత్తి, ప్రజల ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసినప్పటికీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంగా అభివృద్ధి చెందేందుకు ఎంతైనా అవకాశం వుందని వ్యవసాయంపై తోటియా సంఘం సభ్యుడు శ్రీ రణధీర్ సింగ్ ఇక్కడి అన్నారు.

మెట్ట పాంతాలపైనుంచి నీటి తులను మళ్ళించగలిగితే, ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని ఆయన ఇక్కడి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ సూచించారు

వ్యవసాయం పరిపుష్టమైతే, ఎక్కువ ఎరువులను సమర్థంగా అభివృద్ధి చేసే మిత్రం రాయలసీమ ప్రాంతంలో ప్రత్యేక పాంతీయ పరిశోధనా కేంద్రం నెలకొల్పాలని కూడా ఆయన సూచించారు.

ఆ ప్రాంతం అభివృద్ధిని ఎత్తిచూపే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖలో ప్రత్యేక పాంతం ఏర్పాటుచేయాలని కూడా ఆయన సూచించారు

ఎఫ్. ఎ. ఒ. కిసాన్ పథకం అర్థశాస్త్రవేత్త శ్రీ సింగ్ ప్రస్తుతం రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. దేశంలో మరెక్కడాకూడా లేనంత అవకాశం ఆంధ్రప్రదేశ్‌కు ఎరువులకు సంబంధించి తాను గమనించినట్లు ఆయన చెప్పారు

ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణానికి ప్రభుత్వం ఎత్తి ఒక్కరికీ అనుమతి నివ్వాలని. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా ఎరువుల దిగుమతి కూడా అధికం చేయాలని ఆయన అన్నారు. పంపిణీ వ్యవస్థ మారాలని, ఎరువుల సరఫరా డీలర్లు పరిధిని పెంచే

సిరిపురం వద్ద రైలు నిలిపివేత

"జై ఆంధ్ర" నినాదాలతో విద్యార్థుల చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16— గుంటూరు-మాచర్ల ప్యాసింజర్ రైలును సిరిపురం స్టేషన్ వద్ద విద్యార్థులు గంటపేపు నిలుపివేశారు

విద్యార్థులు రైలు హోస్ పైపులు విప్పి నుంచి చేశారు. "జై ఆంధ్ర" నినాదాలు చేస్తూ పాటి పాడుతూ వెళ్ళారని ఇక్కడి పోలీస్ కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఆయుధాల తగ్గింపుపై భుట్టో సూచన

ప్రధాని ఇందిర తిరస్కృతి

ఇండియాకు రెండు వైపుల సుదీర్ఘమైన సరిహద్దు కలదని కలకత్తాలో ఉపన్యాసం

కలకత్తా, అక్టోబరు 16— యుద్ధవిరమణ పాటు నిర్వహించడం తమలోపు పూర్తి అయిన అర్థరాత్రి రెండు దేశాలు సమాన నాయకులుగా అయినా మన అగ్రస్థాన కొనాలని పాకిస్తాన్ ప్రధాని భుట్టో చేసిన సూచనను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిర్ద్వంద్వంగా తిరస్కరించారు.

ఒరిస్సా పర్యటనలో ముందు ఆమె పత్రికలవారితో మాట్లాడుతూ "ఆ ప్రతిపాదనలో ఎక్కువంత తేడాలు విస్తీర్ణంలో ఇండియా పాకిస్తానీలకు సమానంకాదు రెండు దేశాలు మనకు సరిగ్గా సమానమైన విస్తీర్ణం వుంది మనపై రెండువైపుల దాడి జరిగింది" అని అన్నారు.

పనులకు కొరత వచ్చినవే ఇందియా తన అణు శక్తి కార్యక్రమాన్ని నెమ్మదిగా నిర్వహిస్తున్నదని ఆమె చెప్పారు.

అణుశక్తి కార్యక్రమంలో ఇండియా పెద్ద దెబ్బతిన్నదన్న మాటనలో శ్రీమతి గాంధి ఏకీభవించలేదు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకం చేయకుండటంవల్లనే ఇండియాకు కెనడా సహాయాన్ని నిలిపివేసినదా? అని ప్రశ్నించగా "అది ఒక సమస్యగా నేను భావించలేదు" అని ప్రధాని ఇందిర చెప్పారు.

పశ్చిమ ఆసియా పరిస్థితి పట్ల ఆందోళన

పశ్చిమాసియా పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని ప్రధాని పేర్కొంటూ దాని ఆందోళన వెలిబుచ్చారు ఇ ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేను" అని ఆమె అన్నారు

ఈ పోరాటానికి వ్యతి చెప్పడానికి ఇండియా పూర్తిగ తమకొనాలన్న మాటనలో ఆమె ఏకీభవించలేదు

చైనాతో సంబంధాలు

చైనాతో సంబంధాలను మెరుగుపరచుకొనడానికి ఇండియా కృషి గురించి ప్రశ్నించగా "ఈ ప్రశ్న ఎప్పుడూ ఎదురవుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం తరిచి తరచి పరిశీలించాలని. చైనాతో సంబంధాలు నెలకొల్పుకొనాలని అనుకోవడం చేయకుండా ఇంతకంటే ఏమి చేయగలము" అని ఆమె సమాధానమిచ్చారు

పెట్రోల్ సరఫరా

పశ్చిమాసియా యుద్ధంవల్ల ఇండియాకు పెట్రోల్ సరఫరాకు ఇంతకంటే ఎటువంటి అంతరాయం కలగలేదని. అన్నప్పుడు పెట్రోల్ సరఫరా పరిస్థితిలోకి. దేశం పరిస్థితిలోకి ఏదైనా మార్పు రాగలదేమో చెప్పకలదని ప్రధాని వివరించారు.

ధరల పెరుగుదల

నిత్యం నిత్యకృత్యంగా పెంచినందువల్ల ఇతర వస్తువుల ధరలు పెరుగుతాయని కూడా భావించడంలేదని ఆమె చెప్పారు.

ఆహార ధాన్యాల సేకరణ అనుకున్నంగా జరిగినప్పటికీ ధరలు పెరుగుతున్నట్లు శ్రీమతి గాంధి వివరించారు.

ధరల పెరుగుదల అన్నది ప్రపంచ వ్యాప్తంగా కలదని. ఇటీవలి పోకడలు దేశాలలో ధరలు పెరిగి ఇబ్బందిపడ్డాయని ఆమె చెప్పారు.

అధిక పురోభివృద్ధి జరిగితే ధరలకు కొట్టిపారేసి పెరుగుదలను ప్రజలు భరించగలరని ఆమె అన్నారు.

వారిణోమికులపై విమర్శ

పారిశ్రామికులు తమ ఉత్పత్తిని తగ్గించడాన్ని శ్రీమతి గాంధి కఠినంగా విమర్శించారు.

"కొంతమంది అధికలాభాలు ఆర్జించడానికి ఉత్పత్తిని తగ్గించిన విషయం నాకు తెలుసు. మరికొంతమంది ఇతర కారణాలు, దుష్టత్వం ఉత్పత్తి తగ్గించారు" అని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు

పనుదేశ ప్రభుత్వం ఎన్నికలన్న సూచనను శ్రీమతి గాంధి తిరస్కరించారు.

"నేను ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని నామినేట్ చేయలేదు"

ప్రధాని ఇందిర స్పష్టీకరణ

కలకత్తా, అక్టోబర్ 16— ఏ రాష్ట్రానికి నేను ముఖ్యమంత్రిని నామినేట్ చేయలేదని. అలా నామినేట్ యాలన్న ఉద్దేశం తనకు లేదని శ్రీమతి ఇందిరా గాంధి వివరించారు

ముఖ్యమంత్రులను. ప్రధానంగా రాష్ట్రాలకు ముఖ్యమంత్రిని నామినేట్ చేయడం గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని ఇలా అన్నారు

నేను ముఖ్యమంత్రులను నామినేట్ చేస్తున్నట్లు ఎవరు చెప్పారు? వ్యక్తిగత అభిప్రాయాలు ఏవయినా గాని, బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫార్ ఏమయినా గాని నేను ఎవరినీ నామినేట్ చేయలేదు. రాష్ట్రాలకు శాసనసభ్యులకు అంతకు ముందు రాత్రి తెలియదు అయితే మాజీ ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా నామినేట్ చేసిన వ్యక్తి.

ఆంధ్ర కాంగ్రెసు సమితి నాయకుల ఢిల్లీ పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 16 పట్నాలు ఎత్తివేత తెలంగాణలోనుంచి విడిగా కోరడానికి ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గ సమితి ఏకగ్రీవంగా ఆమోదించిన పత్రాలు ఎక్కడుకోలేదు అందుగురు నేడు ఢిల్లీ వెళ్ళారు.

ఢిల్లీలోని పత్రికా శ్రేయోభిలాషి పి. వెంకటరెడ్డి, కృష్ణమూర్తి తదితరులు

డి. సంజీవయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి తదితర మోటు వెంకటరావు

విడుదలకాక మాజీ మంత్రులు. పార్లమెంటు సభ్యులుకూడా దాదాపుగా ఢిల్లీ వెళ్ళారు. వీరిలో శ్రీయుతులు పి. వి. రావు, పి. మహేంద్రనాథ్ కె. ఓబులేశ్వరరెడ్డి, ఎం. అంజయ్య, పి. సత్యనారాయణరావు, ఎం. ఆనందరెడ్డి వున్నారు.

యుద్ధంలో ఎమెన్ ప్రవేశం

టెల్ అవీవ్, అక్టోబరు 16— ఇజ్రాయెల్‌పై ఈజిప్టుతున్న పోరాటంలో సిరియా. ఈజిప్టులకు మద్దతుగా పూర్తిగా సంగ్రామంలో కిరిగాడానికి ఎమెన్ రిపబ్లిక్ తన సంసిద్ధతను నేడు ప్రకటించింది. ఈ పేరుకు ఎమెన్ అరేబియా మందిని పైర్యన్ ఈజిప్టు సిరియాలకు సహిత్య పంపారు.

ఆరబ్ భూభాగంనుంచి సేనలతొలగింపు: పాలస్తీనా హక్కుల పునరుద్ధరణ

యుద్ధ విరమణకు షరతులుగా ఈజిప్టు ప్రెసిడెంట్ సాదత్ సూచన

ఇజ్రాయెల్‌పై జఫర్ మిసిలీలు ప్రయోగించగలమని హెచ్చరిక

టోక్యో, అక్టోబరు 16— ఇజ్రాయెల్ లోని ఏమాయమూలకైనా ఏ క్షణంలో అయినా ప్రయోగించడానికి "జాఫర్ మిసిలీ"లు ఇప్పుడు సిద్ధంగా వున్నాయని ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ నేడు ఇజ్రాయెల్‌ను హెచ్చరించారు.

ఈజిప్టు జాతీయ అసెంబ్లీలో ప్రసంగిస్తూ సాదత్ ఈ హెచ్చరిక చేశారు. కయిరో రేడియోలో ప్రసారం చేసిన ఈ ప్రసంగం సాదత్ ప్రారంభించగానే అసెంబ్లీ సభ్యులు పెద్దఎత్తున కరతాళ ధ్వనులు చేశారు.

"ఇప్పుడు ఇజ్రాయెలీలతో జరుగుతున్న ఈ యుద్ధంలో మనమే మళ్ళీ విజయం పొందుతాము" అని ఆయన అన్నారు.

విజయాన్ని సూచించే "జాఫర్ మిసిలీ"లు విజయం దాటి ఇజ్రాయెల్‌లో ఏ ప్రాంతంలో అయినా జారడానికి సిద్ధంగా వున్నాయి" అని సాదత్ పేర్కొన్నారు.

వాటి తన ప్రసంగాన్ని యుద్ధం, శాంతి అన్న రెండు భాగాలుగా విభజించారు

"ఇజ్రాయెలీలు చెబుతున్నట్లు మొత్తం జాతి పనాకాన్ని మేము కోరడంలేదు. న్యాయంతో కూడిన శాంతి కావాలని మాత్రమే మేము కోరుతున్నాము" అని అన్నారు.

"నేడు మా వాయుదళాలు ఇజ్రాయెల్ దుర్మార్గమణ దోరణిని నిర్మూలిస్తున్నవి. భారీ యుద్ధం. దీర్ఘకాలయుద్ధం ప్రారంభమైంది" అని ఆయన పేర్కొన్నారు.

"యుద్ధ విరమణకు సిద్ధం"

ఈజిప్టు యుద్ధవిరమణను ఆమోదించడానికి, ఐక్యరాజ్య సమితిలో శాంతి సమావేశానికి హాజరు కావడానికి సిద్ధంగా వున్నదని ఆయన అన్నారు.

శాంతికి ఈజిప్టు షరతులను వివరిస్తూ ప్రెసిడెంట్ సాదత్ ఒక సమావేశం జరిపి పంపుతున్నట్లు ఆయన వెల్లడించారు.

1967 యుద్ధంలో ఆక్రమించిన అరబ్ భూభాగాలను ఇజ్రాయెల్ వెంటనే ఖాళీ చేయాలని, 25 సంవత్సరాల క్రితం యూదుల దేశం ఏర్పాటు సమయంలో ఇజ్రాయెల్ వదలి పారిపోయిన పాలస్తీనా వారి హక్కులను పునరుద్ధరించాలని రెండు ముఖ్యమైన షరతులను ఆయన సూచించారు.

"ఐక్యరాజ్యసమితిలో శాంతి సమావేశానికి హాజరుకావడానికి మేము సిద్ధంగా వున్నాము

"అందరు ఈ సమావేశంలో పాల్గొనే టట్లుగా ఇతర అరబ్ వాయుసేనలు, పాలస్తీనా ప్రజల వాయుసేనలకు నేను విజ్ఞప్తి చేస్తాను" అని ఆయన అన్నారు.

మద్రాస్-హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ రద్దు

మద్రాసు, అక్టోబర్ 16— రేపు ఇక్కడి నుంచి బయలుదేరే మద్రాసు-హౌరా జనతా ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేసినట్లు దక్షిణ రైల్వే అధికారులు నేడు ఒక ప్రకటన చేశారు.

నేడు ఇక్కడి బయలుదేరవలసిన మద్రాస్-హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ రద్దు అయినట్లు వారు విన్న ఒక ప్రకటనలోనూ

వెనుకబడిన తరగతులు షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలు మరియు మైనారిటీల దక్షిణ మండల సమావేశము

బెంగుళూరులో దెరిగేం సమితి జాతీయ సమీకరించేందుకు అక్టోబరు 19 వ సీరింగ్ కమిటీ సమావేశమవుతున్నది. దానికి ముందుగా దాటికి సంబంధించిన లిఖితపేటరు ప్రాంతపు మరియు సంబంధించిన వ్యక్తిగత కారణాలు యొక్క అన్నైజేవన్లు రికమండేషనులు యీ అసోసియేషనుకు చేరాలి.

దెరిగేషను లాడ్జింగ్ మరియు బోరింగ్ ఉచితం. అయితే వారు తమ వ్యక్తిగత బెడింగులు తీసుకొనవలసి దెరిగేషను కన్వేయన్స్ ఏర్పాటు కొరకు రు. 75/- ల సీరింగ్ కమిటీ అసోసియేషన్ అక్టోబరు, 21 వ డిపాజిట్ చేయాలి. అక్టోబరు 21 సాయంత్రం బెంగుళూరు బయలుదేరుదురు. ఇతర సమాచారము కొరకు ఆఫీసు సంప్రతించవలయును— టెలిఫోను నెంబర్లు: 38162/ 38494.

కొండా లక్ష్మణ్ బాపూజీ,
చీఫ్ కన్వీనర్.
ఆంధ్రప్రదేశ్ సీరింగ్ కమిటీ
"కార్యక్షేత్రం" ఎక్రేడియట్‌రోడ్, హైదరాబాద్-4.

తేదీ 16.10 1973

ప్రజాదరణలో.... వసూళ్ళలో.... ఉన్నతశిఖరాలు అందుకున్న ఏకైక చిత్రం!

కృష్ణ సమర్పణలో విజయనిలయం

నేటికీ సరికొత్త చిత్రంలా నడుస్తోంది!

దేవుడు చేసిన మనుషులు

తమిళనాడులో

తారకరామంగళం

1973 అక్టోబర్ 17 బుధవారం	1973 అక్టోబర్ 18 గురువారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర ఆశ్వయుజ బ॥ పంచమి రా॥ 10.02 మృగశిర. ఉ॥ 12.44 వర్జ్యం: రా॥ 8.33 నుంచి 10 03 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర ఆశ్వయుజ బ॥ ష ఏమీ రా॥ 7.37 అరుద్ర: ఉ॥ 11.04 వర్జ్యం: రా॥ 10.14 నుంచి 11.48 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ప్రమాదకర పరిస్థితి

ఇజ్రాయెల్‌కు అమెరికా, అరబ్ రాజ్యాలకు రష్యా పూర్తి సహాయాన్ని అందజేయగలమని ప్రకటించాయి. యుద్ధం జరుగుతుండగానే, రెండు అగ్రరాజ్యాలు ఇట్టి నిర్ణయానికి రావడంతో పశ్చిమాసియా పరిస్థితిలో ఒక కొత్త ఘట్టం ప్రారంభమౌతున్నది; ఒక ప్రమాదకర పరిణామం ప్రారంభమౌతున్నది.

అరబ్ రాజ్యాలకు రష్యా ఆయుధాల చేరవేతను ప్రారంభించినందున, తాము ఇజ్రాయెల్‌కు ఆయుధాలను పంపడానికి నిర్ణయించవలసివచ్చినట్లు అమెరికా చెబుతున్నది. అయితే, ఇదే ఆరోపణను రష్యా మాత్రం చేయలేదా? ఇజ్రాయెల్‌కు ఆయుధాల సరఫరాకు అమెరికా నిర్ణయించినందునే తాము అరబ్ రాజ్యాలకు ఆయుధాలు పంపడానికి నిర్ణయించినట్లు అది మాత్రం చెప్పలేదా?

అంతేకాదు ఇజ్రాయెల్ స్వాతంత్ర్యాన్ని, భద్రతను రక్షించడానికి తాము సైనికంగా జోక్యం చేసుకొనడానికి సిద్ధంగావున్నట్లు ప్రెసిడెంట్ నిక్సన్ సూచించారు. దీని అర్థం దక్షిణ వియత్నాంకు ఇదివరలో పంపినట్లు ఇజ్రాయెల్‌కు సైన్యాలను పంపడమే అయితే, ఇది మరింతగా ఆందోళనకరమైన విషయం.

ఉత్తర వియత్నాంకు రష్యా భారీఎత్తున ఆయుధ సహాయాన్ని చేయగా, దక్షిణ వియత్నాంకు అమెరికా ఆయుధాలనే కాక, సైన్యాలను కూడా పంపి సహాయం చేసింది. వియత్నాం యుద్ధం పది సంవత్సరాల్లో పాటు సాగినా, జయాపజయాలు అనిశ్చితంగానే మిగిలిపోవలసి వచ్చింది. కాని, చరిత్రలోనే కనివిని ఎరుగనంతటి దారుణ మారణ హోమం మాత్రం జరిగింది. పశ్చిమాసియా ~~సమస్యలో తలెత్తిన ఈ తాజా~~ అగ్రరాజ్యాల జోక్యం మరొక వియత్నాంను సృష్టించనున్నదా?

పశ్చిమాసియా సమస్యలో తప్పొప్పులు ఏ పక్షానివైనా, ఇట్టి విషమ పరిణామాన్ని వారించడానికే అమెరికా, రష్యాలు ప్రయత్నించాలి. ప్రపంచంలో శాంతిని సుస్థిరం చేయడానికి తాము పరస్పరం సహకరించుకొనాలని అమెరికా, రష్యాలు ఒప్పందం కుదుర్చుకొన్న కొన్ని నెలలకే అవి అందుకు విరుద్ధంగా వ్యవహరించడంకంటె శోచనీయం మరిలేదు.

బాంకాక్‌లో సాధారణ పరిస్థితి పునరుద్ధరణ

బాంకాక్, అక్టోబర్ 16— థాయిలాండ్ కొత్త ప్రధాని వేడు పౌరులు ఎక్కువమందివున్న మంత్రివర్గాన్ని ఏర్పరిచారు. రెండురోజుల రక్తపాతంతర్వాత నేడు బాంకాక్‌లో మామూలు పరిస్థితి నెలకొన్నది.

ముగురు పైకెక్కారు పతనానికి ఎంతో ఆర్భాటంతో ఎదురు చూస్తున్న బాంకాక్ పౌరులు నగరాన్ని శుభ్రపరచడంలో నిమగ్నులైనారు

గత అదివారంనాడు థాయిలాండ్ రాజు నియమించిన కొత్త ప్రధాని సాన్యాధమరాక్ అను నేలలో జనవరి ఎన్నికలు నిర్వహించగలమని వాగ్దానం చేశారు.

విద్యార్థుల ప్రదర్శనల విరమణ

రెండు రోజులపాటు ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రదర్శనలు జరిపిన విద్యార్థులు నేడు ప్రదర్శనలను విరమించారు.

ఆంధ్రకు కేరళనుంచి విద్యుచ్ఛక్తి

తిరువేంద్రం, అక్టోబర్ 16— తమిళనాడు గ్రిడ్ ద్వారా రోజుకు రెండు లక్షల యూనిట్ల చొప్పున ఆంధ్రకు విద్యుత్ సరఫరా చేయడాన్ని కేరళ ప్రారంభించింది.

ఆంధ్రకు కేరళ విద్యుత్ సరఫరా చేయడం ఇదే ప్రథమ సన్నివేశం.

ఈ విద్యుచ్ఛక్తి ధర, తదితర వివరాలు ఆంధ్ర రాష్ట్ర మంత్రి శ్రీ ఎం. ఎస్. గోవిందనాయర్ ఈ నెలాఖరున హైదరాబాద్ వచ్చినపుడు ఖరారయిస్తారు.

పోలీసు కాల్పులలో ముగ్గురి మృతి: ఆరుగురికి గాయాలు

హైదరాబాద్, అక్టోబర్ 16— ఇక్కడికి సుమారు 16 కిలోమీటర్ల దూరాన వున్న తురియా-వరంగల్ రోడ్డుపై జనులగోరా గ్రామం సమీపాన ఉద్రిక్తత వున్న జన సమూహాలను చెదరగొట్టడానికి పోలీసులు జరిపిన 14 రౌండ్లు జరిపిన కాల్పులలో ఒక మహిళతోసహా ముగ్గురు మృతి చెందారు. మరో ఆరుగురు గాయపడినట్లు అధికారవర్గాలవారు తెలియజేశారు.

ఒక స్కూలు విద్యార్థిపై లారీ దూసుకొనిపోగా అతను అక్కడికక్కడే మృతి చెందాడు అక్కడే చేరిన జన సమూహం ఆ లారీకు నిప్పు పెట్టారు. పరిస్థితి అదుపులో వుంచడానికి అక్కడికి వచ్చిన పోలీసు బృందంపై కూడా వారు దాడి చేశారు.

పశ్చిమాసియా యుద్ధంలో అగ్రరాజ్యాల జోక్యం?

అవసరమైతే సైన్యంతో ప్రవేశించగలమని ప్రెసిడెంట్ నిక్సన్ ప్రకటన

అరబ్ దేశాలకు "అన్ని విధాల" సహాయం చేయగలమని రష్యా ఉద్ఘాటన

మాస్కో, అక్టోబర్ 16— ఇజ్రాయెల్ ఆక్రమిత భూభాగం విమోచన కృషిలో అరబ్ దేశాలకు అన్ని విధాల తోడ్పడడానికి కృతనిశ్చయంతో వున్నట్లు సోవియెట్ యూనియన్ ప్రకటించగా ఇజ్రాయెల్ స్వాతంత్ర్య పరిరక్షణకు సైనికంగా జోక్యం చేసుకొనడానికి అమెరికా సిద్ధంగా వున్నదని ప్రెసిడెంట్ నిక్సన్ సూచన ప్రాయంగా వెల్లడించారు.

అల్జీరియా ప్రెసిడెంట్ హౌరి బౌమెడియన్ రెండురోజుల మాస్కో పర్యటన అనంతరం చేసిన సంయుక్త ప్రకటనలో సోవియెట్ నిర్ణయాన్ని వెల్లడిచేశారు.

నిన్న ఇక్కడికి వచ్చిన బౌమెడియన్ నేడు బెల్‌గ్రేడ్ వెళ్ళారు.

ఇది ఇలావుండగా ఇజ్రాయెల్‌కు పెద్ద ఎత్తున అమెరికా ఆయుధాలసరఫరా ప్రారంభించినట్లు వాషింగ్టన్‌లో సీనియర్ అధికారులు ధ్రువపరిచారు

ఈ సరఫరాలో కొంతభాగం అప్పుడే ఇజ్రాయెల్‌కు చేరినట్లుకూడా తెలుస్తున్నది.

సోవియెట్ యూనియన్ ఇప్పటికే ఈజిప్టు, సిరియా దేశాలకు 40 వేల ఉన్నులను పైగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి సప్లయి చేసినట్లు తెలుస్తున్నదని వాషింగ్టన్ అధికారులు చెప్పారు.

నిక్సన్ ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 15— ఇజ్రాయెల్ స్వాతంత్ర్యం, భద్రత కాపాడడానికి పశ్చిమాసియా యుద్ధంలో సైనికంగా జోక్యం చేసుకొనడానికి అమెరికా సిద్ధంగా వున్నదని ప్రెసిడెంట్ నిక్సన్ సూచన ప్రాయంగా చెప్పారు.

పశ్చిమాసియాలో కొత్తగా ప్రారంభమైన యుద్ధంవల్ల అమెరికా విధానం 1958, 1970 లలో వలెనే వుంటుందని ఆయన వైట్‌హౌస్‌లో ఒక ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ చెప్పారు.

1958 లో అమెరికా లెబనాన్‌లోనికి నౌకాదళ పదాతిదళ సైన్యాలను పంపింది. 1970 లో సిరియాదాడి జరిపే ప్రమాదం ఎర్పడి ముందుకు చొచ్చుకొని రావడానికి ప్రయత్నించినపుడు అయితే వారిని ఒక్కటి అడుగు కూడా ముందుకు రానీయలేనని ఇజ్రాయెల్ ప్రకటించింది.

నేడు మొత్తం అయిదు సిరియా విమానాలు కూలి ఈజిప్టు విమానాలను కూల్చివేసినట్లు ఈ ప్రకటనలో తెలియజేశారు

ఇజ్రాయెల్ విమానాలు డమాస్కియా, టార్టస్‌లపై బాంబులు వేసినట్లు సిరియా తెలియజేసింది.

సాయుధ నౌక ముంచివేత

తమ నౌకాదళం, రాస్‌బుర్లీ పోర్టులో 10 నాయుధ పడవలను ముంచివేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది.

ఉత్తర సైనా దేశ ప్రాంతంలో జరగబోయిన యుద్ధంలో తమ సేనలు 15 శత్రువిమానాలను పడగొట్టినట్లు ఈజిప్టు వెల్లడించింది.

అరబ్ దేశాల సేనలు ఇంతవరకు 625 ఇజ్రాయెల్ విమానాలను కూల్చివేసినట్లు ప్రకటించాయి.

సిరియాలో ప్రతిఘటన

డమాస్కస్, అక్టోబర్ 16— సిరియా సేనల పురోగమనాన్ని సిరియా నేడు అడ్డుకొన్నది.

సిరియా డమాస్కస్‌కు 33 కిలోమీటర్ల దూరంలో వున్న ఇజ్రాయెల్ టాంకు దళాలపై అగ్నివర్షం కురిపించినట్లు తెలుస్తున్నది.

ఇజ్రాయెల్ సాయుధ శకటాలు ముందుకు కదలడానికి ప్రయత్నించిన ప్రతిసారి సిరియా సేనలు శత్రువుల ప్రేలుడుపదార్థాలను యూదులతో వున్న విలేకరులు వెల్లడించారు.

అయితే తమ శతఘ్నిదళాలు డమాస్కస్ శివార్లపై కాల్పులు కొనసాగిస్తున్నట్లు ఇజ్రాయెల్ సైనిక కార్యాలయం ప్రకటించింది.

సిరియా సేనలు 130 ఎం. ఎం. తుపాకులతో కాల్పులు జరుపుతున్నవని అసోసియేటెడ్ ప్రెస్ విలేకరి తెలియజేశారు

సిరియన్ దళాల కాల్పులవల్ల ఇజ్రాయెల్ సేనల పురోగమనం మిక్కిలి కష్టంగా వుంటుందని ఆయన అన్నారు

సినాయ్‌లో ఈజిప్టు సైన్యాల పురోగమనం

సిరియాలో ఇజ్రాయెల్‌కు తీవ్ర ప్రతిఘటన

కయిరోసమీపంలో టెల్‌అవీవ్ విమానాలదాడులు

కయిరో, అక్టోబర్ 16— సినాయ్ ఎడారిలో తమ పాయింట్ దగ్గరా కొంగ్ అక్రమించిన ప్రదేశాలలో తమ బలాన్ని పటిష్టం చేసుకున్నవని, ఇజ్రాయెల్ ఎదురు దాడులను తిప్పికొట్టినవని నేడు ఈజిప్టు ప్రకటించింది. డమాస్కస్‌పై పోరు సాగుతున్న ఇజ్రాయెల్ దళాల పురోగమనాన్ని సిరియా నేడు నిలిపివేసింది.

ఇజ్రాయెల్ విమానాలు నేడు ఈజిప్టు, సిరియాలలో పి పట్టణాలపైన, పైనికి స్థావరాలపైన బాంబుల వర్షం కురిపించినవి.

అయితే ఈజిప్టువారిని తమ సేనలు తిప్పి కొట్టినవని, తమ విమానాలు కయిరోకు ఉత్తరంగా సైనిక లక్ష్యాలపైదాడులు జరిపినవని ఇజ్రాయెల్ నేడు ప్రకటించింది.

తమ సైనికులు సినాయ్‌లో ఇజ్రాయెల్ శేషిని దాటి ఒక ఇజ్రాయెల్ స్థావరంపై మెరుపుదాడి జరిపారని అక్కడి జరిగిన సంఘటన సమరంలో ఇజ్రాయెల్‌కు భారీ నష్టం కలిగించారని ఈజిప్టు సైనిక కార్యాలయం ప్రకటించింది.

నేటి ఉదయం తమ సేనలు పెక్కుదిశల నుంచి ఇజ్రాయెల్ స్థావరాలపై దాడులు జరిపినవని, విజయవంతంగా వెనుకకు తిరిగి వచ్చినవని ఈ ప్రకటనలో వివరించాడు.

ఈజిప్టు దళాలు సినాయ్ రంగంలో తమ స్థానాలను పటిష్టం చేసుకున్నవని, ఇజ్రాయెల్ ఎదురు దాడులను తిప్పికొట్టినవని నేడు ఈజిప్టు ప్రకటించింది. డమాస్కస్‌పై పోరు సాగుతున్న ఇజ్రాయెల్ దళాల పురోగమనాన్ని సిరియా నేడు నిలిపివేసింది.

ఇజ్రాయెల్ విమానాలు నేడు ఈజిప్టు, సిరియాలలో పి పట్టణాలపైన, పైనికి స్థావరాలపైన బాంబుల వర్షం కురిపించినవని.

అయితే ఈజిప్టువారిని తమ సేనలు తిప్పి కొట్టినవని, తమ విమానాలు కయిరోకు ఉత్తరంగా సైనిక లక్ష్యాలపైదాడులు జరిపినవని ఇజ్రాయెల్ నేడు ప్రకటించింది.

తమ సైనికులు సినాయ్‌లో ఇజ్రాయెల్ శేషిని దాటి ఒక ఇజ్రాయెల్ స్థావరంపై మెరుపుదాడి జరిపారని అక్కడి జరిగిన సంఘటన సమరంలో ఇజ్రాయెల్‌కు భారీ నష్టం కలిగించారని ఈజిప్టు సైనిక కార్యాలయం ప్రకటించింది.

సిరియా సేనలు ఇజ్రాయెల్ సేనల పురోగమనాన్ని సిరియా నేడు అడ్డుకొన్నది.

సిరియా డమాస్కస్‌కు 33 కిలోమీటర్ల దూరంలో వున్న ఇజ్రాయెల్ టాంకు దళాలపై అగ్నివర్షం కురిపించినట్లు తెలుస్తున్నది.

ఇజ్రాయెల్ సాయుధ శకటాలు ముందుకు కదలడానికి ప్రయత్నించిన ప్రతిసారి సిరియా సేనలు శత్రువుల ప్రేలుడుపదార్థాలను యూదులతో వున్న విలేకరులు వెల్లడించారు.

అయితే తమ శతఘ్నిదళాలు డమాస్కస్ శివార్లపై కాల్పులు కొనసాగిస్తున్నట్లు ఇజ్రాయెల్ సైనిక కార్యాలయం ప్రకటించింది.

సిరియా సేనలు 130 ఎం. ఎం. తుపాకులతో కాల్పులు జరుపుతున్నవని అసోసియేటెడ్ ప్రెస్ విలేకరి తెలియజేశారు

సిరియన్ దళాల కాల్పులవల్ల ఇజ్రాయెల్ సేనల పురోగమనం మిక్కిలి కష్టంగా వుంటుందని ఆయన అన్నారు

కొత్త నాయకుని ఎన్నికపై రాష్ట్ర ఎం.పి. లతో సంప్రతింపులు

ప్రధానికి శ్రీ రామ్‌గోపాల్‌రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 16— రాష్ట్ర లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీకి నూతన నాయకుని ఎంపిక జరిపే విషయంలో రాష్ట్రంలోని పార్లమెంటు సభ్యులతో సంప్రతించాలని మాదిస్తూ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. రామగోపాల్ రెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి నేడు ఒక టెలిగ్రాం ఇచ్చారు.

సభ్యుల అభిప్రాయం తెలుసుకోవడం అనేది ఆయన ప్రస్తావించి చాలా ముఖ్యమైన విషయమని అన్నారు.

ఈ సందర్భాన్ని దృష్టిలోపెట్టుకుని రాష్ట్ర మంత్రులకు చెందిన పార్లమెంటు సభ్యులు కీలక పాత్ర నిర్వహించినట్లు శ్రీ రామగోపాల్ రెడ్డి పేర్కొని వారిలో అధిక సంఖ్యాకులు రాష్ట్ర సమిక్యత పరిరక్షణకు పెట్టని గోడగా నిలబడ్డారన్నారు.

డమాస్కస్‌లోని భారతీయ సిబ్బంది

న్యూఢిల్లీ, అక్టోబర్ 15— ఇరుపక్షాల అధికారులు, గాయపడిన ఒక మహిళ తప్ప, డమాస్కస్‌లోని భారత ఎంబసీ సిబ్బంది సభ్యులను, వారి కుటుంబాల సభ్యులను డమాస్కస్‌నుంచి బీరుట్‌కు తరలించినట్లు పార్లమెంటు విదేశాంగశాఖ ప్రకటించింది. రాయబారి శ్రీ పి కె గుహ, ప్రథమ కార్యదర్శి శ్రీమతి జానాసింగ్ మాత్రం ఇంకా డమాస్కస్‌లో వున్నారు

ఆయుధాల సరఫరా: అధికారుల ధ్రువీకరణ

సోవియెట్ యూనియన్ సహాయంతో పశ్చిమాసియాలో సైనిక బలాన్ని సమకూర్చి మాత్రమేకాకుండా చేయడం కోసం తమ దేశం, ఇజ్రాయెల్‌కు విమానాలద్వారా ఆయుధాల సరఫరా చేస్తున్నట్లు నేడు పార్లమెంటు విదేశాంగశాఖవారు ప్రకటించారు.

సోవియెట్ యూనియన్ భారీ ఎత్తున ఈజిప్టు, సిరియాలకు ఆయుధ సరఫరా చేస్తున్నదని తెలిసినట్లు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

విమానాలద్వారా ఆయుధ సరఫరా, ఈ ప్రకటన చేయడానికి 30 గంటల ముందే ప్రారంభమైనట్లు రహస్య సమాచారంవల్ల తెలుస్తున్నది.

అమెరికా సైనిక విమానాలు పెద్ద ఎత్తున ఇజ్రాయెల్‌కు ఆయుధాల సరఫరా చేస్తున్నట్లు విన్పించినవి కొన్ని వర్గాల ద్వారా తెలుస్తున్నది

అమెరికా ఇజ్రాయెల్‌కు పెక్కు విమానాలు పంపుతున్నదని ప్రత్యక్షసాక్షులు తెలుస్తున్నది.

రాజస్థాన్ నూతన ముఖ్యమంత్రి ఎన్నిక

అక్టోబర్ 18, 19 తేదీలలో కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం

జైపూర్, అక్టోబర్ 15— వర్గీయ బర్కతుల్లాఖాన్ స్థానంలో నూతన నాయకుని ఎన్నుకునే విషయం కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఈ నెల 18 లేదా 19 వ తేదీన సమావేశం కావచ్చునని తెలుస్తున్నది

నాయకత్వానికి పోటీ చేయదలచిన ఇరువురు నాయకులు, రాష్ట్రీయ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ రామనివాస్ మీర్దా నేడు ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చారు

నాయకత్వం సమస్యపై పిడ్డయింపుడానికి రాష్ట్ర లెజిస్లేచర్ పార్టీకి, కాంగ్రెస్ అధిష్ఠానవర్గం పూర్తి స్వేచ్ఛ నిచ్చినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షుని వివరణ

లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక విషయంలో అధిష్ఠానవర్గం ఎ అభ్యర్థిని మార్చివలసిందని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. డి. శర్మ ఢిల్లీలో విలేకరులకు చెప్పారు.

రాష్ట్ర లెజిస్లేచర్పు అభిప్రాయాల ప్రకారం కేంద్ర నాయకత్వం వ్యవహరిస్తుందని ఆయన చెప్పారు.

రెండు లక్షల ఖరీదు చేసే విదేశీ మద్యం

బందరులో స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, అక్టోబర్ 15— స్థానిక ఎక్సైజ్ అధికారులు దాదాపు రెండు లక్షల రూపాయల ఖరీదు గల మద్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

ఎక్సైజ్ సిబ్బంది సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. గోపాలం పర్యవేక్షణ క్రింద ఈ మద్యాన్ని స్వాధీనపరచుకున్నారు

సదరాత్రి 114 సీసాలను స్వాధీనపరచుకొన్నారు. ఈ సందర్భంలో జి రామారావును అరెస్టు చేశారు

నేటి మధ్యాహ్నం 012 సీసాలను తిమ్మనాగేశ్వరరావు కాకరపర్తి మల్లికార్జునరావు, ఇంకా ఇద్దరు వ్యక్తులు నేటి వాడీనుంచి స్వాధీనపరచుకొన్నారు.

ఉస్మానియా ఎం.బి.ఎ. ప్రవేశ పరీక్ష రద్దు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16— ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఎం. బి. ఎ తరగతులలో ప్రవేశానికి జూలై 29 వ తేదీన నిర్వహించిన ప్రవేశ పరీక్షను రద్దుచేసినట్టు ఉస్మానియా యూనివర్సిటీ నేడు ప్రకటించింది

అభ్యర్థులు అక్రమ పద్ధతులకు పాల్పడి నందువల్ల ఈ నిర్ణయానికి వస్తున్నట్లు తెలుస్తున్నది

మరొక ప్రవేశ పరీక్ష రేపు జరుగుతుంది. వివరాలు త్వరలో వెల్లడిస్తారని మాత్రం ప్రకటించారు. ఈ పరీక్షకు అనుమతించబడిన అభ్యర్థులే రెండవ పరీక్షకు హాజరవడానికి అర్హులని తెలియజేశారు.

ఇజ్రాయెల్‌కు అమెరికన్ విమానాల రాక

(1 వ పేజీ తరువాయి)

కాలాలను పెంచే ప్రెసిడెంట్ నిక్సన్ నిర్ణయం గట్టిగా అందించింది.

"ఈ తీవ్రవిరోధం ద్వారా నిక్సన్ తనను తాను చిక్కు పరిస్థితులలో తోసుకున్నాడు" అని వ్రాశారు

క్షతగాత్రులైన వందలాది సిరియన్ పౌరులు

ఇజ్రాయెల్ సేనలు దక్షిణ సిరియాలో జరిపిన దాడుల సందర్భంగా వందలాది మంది సిరియన్ పౌరులు క్షతగాత్రులు అయ్యారని ఆ దేశపు రేడియో నుంచి వచ్చిన తాజా వార్త ధృవీకరించింది.

43 ఇజ్రాయెలీ టాంకులు ధ్వంసం

గోలన్ హైట్స్ రంగంలోకి చెందిన ఉత్తర రంగంలో సిరియా అధికారులపై నేడు తెల్లవారుజామున ఇజ్రాయెలీ దాడులు జరిపినవని, కాని ఈ దాడిని తమ సేనలు తిప్పికొట్టగలిగాయని సిరియా ప్రకటించింది ఈ ఎదురుదాడిలో 43 ఇజ్రాయెలీ టాంకులు ధ్వంసమైనట్లు చెప్పింది.

దీర్ఘకాలిక యుద్ధం: ఈజిప్టు సన్నాహాలు

కయిరో, అక్టోబర్ 16— దిన్న రాత్రి కయిరోలో పెక్కుసార్లు హెచ్చరికలు జారీ అయినప్పటికీ అప్రమత్తంగా వుంటూ సమాధాన సమాధానంకోసం (సైరెన్స్) యిచ్చారు

కయిరోలో, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా దీర్ఘకాల పోరాటానికి సన్నాహాలు చేస్తున్నారు, సోమవారం 60 నిమిషాలపాటు ప్రమోగం జరిగింది, అక్టోబర్ 6 వ తేదీన యుద్ధం ప్రారంభమైనప్పటినుండి ఇంతసేపు సైరన్ మోగడం ఇదే మొదటిసారి.

హోటళ్ళలో గెస్టులు నిద్రలేచి షెడ్డర్స్ లోనికి పరుగులిడారు

బెంగుళూరులో నేపాల్ రాజ దంపతులకు ఘనస్వాగతం

మైసూరు గవర్నర్ శ్రీ సుఖాడియా ప్రభృతులచే

బెంగుళూరు, అక్టోబర్ 15— నేపాల్ రాజ దంపతులు శ్రీ బీరేంద్ర, ఆయన భార్య శ్రీమతి ఐశ్వర్య నేడు ఇక్కడి హెచ్. ఎం. టి. ఫ్యాక్టరీని సందర్శించగా వారికి ఫ్యాక్టరీ అధికారులు మేనేజింగ్ డైరెక్టర్ హెచ్. ఎం. టి. వారీలను సహకరించారు.

వారు పర్యటనలో రెండురోజుల పర్యటనపై నేడు మధ్యాహ్నం ఆగ్రా నుంచి బెంగుళూరు వచ్చారు. వారు నేటి ఎంపోరియంలోని మైసూరు శాండిల్ వుడ్, తదితర కళాత్మక ఉత్పత్తులను తిలకించారు. హెచ్.ఎం.టి. ఫ్యాక్టరీలో యంత్ర పరికరాల ఉత్పత్తిని, గడియారాల తయారీని శ్రద్ధాసక్తులతో పరిశీలించారు.

నేపాల్ రాజు శ్రీ మహేంద్ర ఆయన రాణి శ్రీమతి ఐశ్వర్య నేడు అగ్రానుంచి విమానంలో బెంగుళూరుకు వచ్చారు. వారికి స్థానిక విమానాశ్రయంలో మైసూర్ రాష్ట్ర గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్సు, ఆయన మంత్రివర్గ సభ్యులు బెంగుళూరు నగర మేయర్ శ్రీ ఎ. శె. ఆనందతీర్థ పుష్పగుచ్ఛాలతో స్వాగతం ఇచ్చారు.

కేంద్ర టూరిజంశాఖ మంత్రి శ్రీ కరణ్‌సింగ్ ఆయన పతీపత్నులు నేపాల్ రాజ దంపతుల వెంట వున్నారు.

ముఖ్యమంత్రిగా షట్పూత పథకం అమలు పరచగల వ్యక్తి

కావాలని ప్రజలు కోరుతున్నట్టు శ్రీ ఎం. ఆర్. కృష్ణ వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 16— సభ్యుల ప్రసంగాలలోని అంశాలు, ప్రధాని అధ్యక్షతన విధానాలను అమలుపరచే శక్తి సామర్థ్యాలుగల వ్యక్తులు ముఖ్యమంత్రిగా అవసరమని ప్రజలు కోరుతున్నారు.

ఇటీవల తెలంగాణా, ఆంధ్రప్రాంతాలలో విస్తృతంగా పర్యటించిన పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఆర్. కృష్ణ పై అభిప్రాయాన్ని వెల్లడించారు.

శ్రీ కృష్ణ ఎన్నికల ప్రకటనలోనూ, కొత్త పథకంపట్ల పర్యటనా ప్రజలు హర్షం ప్రకటించారన్నారు. అయితే తెలంగాణా ప్రాంతంలోని కొందరు ప్రభుత్వోద్యోగులు మాత్రం ఎతికించిన పూర్తి స్వేచ్ఛను ప్రదర్శించడం లేదని అయన తెలిపారు.

ఎవరూ అధికారాలు, మనఃపూర్తిగా అమలుపరచని నిపుణులు. వారి మనస్సులలోని అనుమానాలు తొలగిపోగలవన్న ఆశను శ్రీ కృష్ణ వ్యక్తం చేశారు

తన అభిప్రాయాలను ప్రధానికి తెలియజేసే నిమిత్తం శ్రీ కృష్ణ నిన్న ఢిల్లీ వెళ్ళారు.

సిమెంట్ కార్మికుల సమ్మె సంకల్పం విరమణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 15— కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రమణారెడ్డి జోక్యం ఫలితంగా సిమెంట్ పరిశ్రమ కార్మికులు అక్టోబర్ 17 వ తేదీనుండి ప్రారంభించిన తమ పిలుపు సమ్మెను విరమించుకున్నారు

సైనికులు కార్మికుల కనీసవేతనం 295 రూపాయలు ఇవ్వాలని కేంద్రమంత్రి చేసిన సూచనను యజమానులు, కార్మికులు అంగీకరించారు.

రాశిఫలం

17-10-1973 బుధవారం

శ్రీ ప్రమాదీచ అశ్వయుజ కొజాగరి పౌర్ణమి బుధవారం. వ్యాపార జాగ్రత్తగా తప్పించుకొంటారు.

